20 నుంచి సదరం శిబిరాలు

నారాయణపేట, జనవరి 16 : పట్టణం లోని ప్రభుత్వ దవాఖానలో శారీరక వికలత్వం(లోకోమోటర్, వోహెచ్) పరీక్షల కోసం ఈనెల 20 నుంచి 31 వరకు సదరం శిబిరాలు నిర్వహిస్తున్నట్లు డీఎంహెచ్‌వో సౌభాగ్యలక్ష్మి సోమవారం ప్రకటనలో తెలిపారు. పేట ప్రభుత్వ దవాఖానలో 20, 24, 27, 31 తేదీల్లో, మహబూబ్‌నగర్ ప్రభుత్వ దవాఖానలో 23, 30 తేదీల్లో సదరం శిబిరాలు ఉంటాయన్నారు. శిబిరాలకు హాజరయ్యేవారు ఆధార్ కార్డు, రెన్యూవల్ చేసుకునే వారు పాత సదరం సర్టిఫికెట్‌తో ఈనెల 18న మీసేవ కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవాలని పేర్కొన్నారు. సదరం క్యాంపునకు మీ సేవ టోకెన్, పాత సదరం సర్టిఫికెట్, రెన్యూవల్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, వికలత్వానికి సంబంధించి డాక్టర్ రిపోర్టుతో హాజరుకావాలని పేర్కొన్నారు.

భజనపరులకు సన్మానం

దేవరకద్ర, జనవరి 16 : మండల కేంద్రంలోని ఈశ్వర వీరప్పయ్య స్వామి ఆలయంలో సోమవారం వీరగురు భజన మండలి సభ్యులను ఘనంగా సన్మానించారు. ధనుర్మాసం సందర్భంగా పట్టణప్రజల ఆరాధ్యదైవమైన ఈశ్వరవీరప్పయ స్వామి దేవస్థానం వీరగురు భజన మండలి సభ్యులు, చిన్నారులు 21 రోజులుగా ప్రతిరోజు పట్టణంలోని అన్ని వార్డుల్లో హరినామస్మరణలతో, భజన కీర్తనలతో పట్టణంలోని వాడవాడలా నగర సంకీర్తన నిర్వహించారు. దీంతో సోమవారం ముగింపు సందర్భంగా భజనపరులను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు నాగరాజు స్వామి, లక్ష్మీకాంత్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, కొండ శ్రీనివాసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తులు స్వీకరణ

మహబూబ్‌నగర్, జనవరి 16 : బీసీ స్టడీ సర్కిల్ మహబూబ్‌నగర్ ఆధ్వర్యంలో గ్రూప్స్ 1,2,3,4 పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఇందుకుగానూ దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు బీసీ స్టడీ సర్కిల్ మహబూబ్‌నగర్ డైరెక్టర్ స్వప్న మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈనెల 20వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. వివరాలకు జిల్లా కేంద్రంలోని బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయం మెట్టుగడ్డ నందు సంప్రదించాలని సూచించారు.

తమిళనాడుకు బయలుదేరిన మహిళ జట్టు

పాలమూరు, జనవరి 16 : పాలమూరు విశ్వవిద్యాలయ మహిళ క్రికెట్ జట్టు తమిళనాడులో జరిగే ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్‌కు మంగళవారం బయలుదేరినట్లు పీయూ పీడీ డాక్టర్ శ్రీనివాసులు తెలిపారు. ఈ జట్టు అలగప్ప యూనివర్సిటీ తమిళనాడులో జరుగు పోటీలలో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు ట్రాక్‌సూట్, టీం యూనిఫామ్స్‌ను అందజేసి టోర్నమెంట్‌లో మంచి ప్రతిభతో ఆడి విజయం సాధించాలని సూచించారు. కార్యక్రమంలో క్రికెట్ కోచ్ సురేశ్, మన్నాన్, అభిద్ ఉన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నవాబ్‌పేట, జనవరి 16 : మండలంలోని యన్మన్‌గండ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మంగళవారం డీబీఎస్ యూ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

జైపాల్‌రెడ్డిని స్ఫూర్తిగా తీసుకోవాలి

పాలమూరు, జనవరి 16 : మాజీ మంత్రి జైపాల్‌రెడ్డిని స్ఫూర్తిగా తీసుకోవాలని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యే ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక జయప్రకాశ్ నారాయణ్ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం మాజీ కేంద్ర మంతి జైపాల్‌రెడ్డి జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్‌లో ఉత్తమ పార్లమెంటరీయన్ అని పేర్కొన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రసాధనలో ఆయన కీలక పాత్ర పోషించారని గుర్తు చేసుకున్నారు. నిత్య జీవితంలో మనం చేసే పనులు శాశ్వతంగా నిలుస్తాయన్నారు. జయప్రకాశ్ నారాయణ్ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి జయంతి వేడుకలలో ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారిగా ఆయన జయంతి వేడుకలు నిర్వహించడం చాలా సంతోషించ దగ్గ విషయమని, మహబూబ్‌నగర్ జిల్లా బిడ్డగా గర్వంగా ఉందన్నారు. కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, కళాశాల చైర్మన్ రవికుమార్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, రాజేందర్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, డైరెక్టర్ వెంకట కిషన్‌రావు, ప్రిన్సిపాల్ సుజీవన్ కుమార్, సీనియ ర్ న్యాయవాది మనోహర్ రెడ్డి, తెలంగాణ సంగీత నాటక అకాడమీ మాజీ చైర్మన్ బాద్మి శివకుమార్, మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు పాల్గొన్నారు.

జైపాల్‌రెడ్డి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

మహబూబ్‌నగర్‌టౌన్, జనవరి 16 : కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి జయంతిని సందర్భంగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జైపాల్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పలువురుజైపాల్‌రెడ్డి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సీడబ్ల్యూసీ సభ్యుడు వంశీచందర్ రెడ్డి, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, నాయకులు ఒబేదుల్లాకొత్వాల్, వెంకటేశ్, వినోద్, సంజీవ్‌ముదిరాజ్, అనిత, బెనహర్, సిరాజ్ ఖాద్రీ, సాయిబాబా, అజ్మత్‌అలీ ఉన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



మూసాపేట : వర్నె జట్టుకు బహుమతి అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

- మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

మూసాపేట, జనవరి 16 : క్రీడలతో శారీరక దృఢత్వం పెరగడంతోపాటు మానసికోల్లాసం లభిస్తుందని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. మండలంలోని నిజాలాపూర్‌లో ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం 34 జట్లు పాల్గొనగా ఈ పోటీల్లో అడ్డాకుల మండలంలోని వర్నె జట్టు విజేతగా నిలవగా, మూసాపేట మండలం నిజాలాపూర్ జట్టు రన్నర్‌గా నిలిచింది. ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఫైనల్ పోటీలను ప్రారంభించి గెలుపొందిన జట్లుకు బహుమతులు అందజేసి, అభినందించారు. మొదటి బహుమతిగా రూ.25 వేలు జెడ్పీటీసీ ఇంద్రయ్యసాగర్, రెండో బహుమతిగా రూ. 18వేలు పల్లె సురేశ్ అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆల మాట్లాడుతూ ఆటల పోటీల్లో గెలుపోటములు సహజమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు లక్ష్మీనర్సింహాయాదవ్, నాయకులు చంద్రశేఖర్, శివరాములు, రఘుపతిరెడ్డి, కొండయ్య, భీమన్న, పల్లెజగన్, శ్రీనివాసులు, నిర్వాహకులు విక్రమ్, ఆంజనేయులు, విష్ణు, నాగేశ్, హరీశ్, శివసాగర్, సీడీ శ్రీనివాసులు, వినోద్ పాల్గొన్నారు.

కౌకుంట్ల మండలంలో..

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల): జనవరి 16 : క్రీడల ద్వారా ఆరోగ్యంతోపాటు మానసికోల్లాసం పెరుగుతుందని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కౌకుంట్ల మండల కేంద్రంలో షేఖ్ జహంగీర్ ఆధ్వర్యంలో షేఖ్ అబ్దుల్ గఫార్ స్మారక ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 54 జట్లు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా టోర్ని ముగింపు, బహుమతుల ప్రదాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మొదటి విజేత దేవరకద్ర జట్టుకు 50వేల నగదు బహుమతి తోపాటు కప్, రెండో విజేత కౌకుంట్ల జట్టుకు రూ.30వేల నగదుతోపాటు కప్ అందజేశారు. ఈ సందర్భంగా ఆల మాట్లాడుతూ ప్రతి క్రీడాకారుడు గెలుపోటములను సమానంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు షేఖ్ జహంగీర్, నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి పండుగ

జడ్చర్లటౌన్, జనవరి 16 : సంక్రాంతి పండుగ సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా సంక్రాంతి సంబురాలను జరుపుకున్నారు. భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగలను ప్రజలు ఎంతో సంతోషంగా జరుపుకొన్నారు. మహిళలు, యువతులు తమ ఇండ్ల ముంగిట అందమైన రంగు రంగుల ముగ్గులు వేశారు. పిల్లలు పతంగులు వేగురవేశారు. మున్సిపాలిటీ పరిధిలోని బాదేపల్లి రంగనాయకస్వామి గుట్ట వద్ద ఎండ్లబండ్ల ప్రదర్శన నిర్వహించారు. మంగళవారం కనుమ పండుగ నేపథ్యంలో మాంసం మార్కెట్లలో రద్దీ కనిపించింది. జడ్చర్ల మండలంలోని వివిధ గ్రామాల్లో రైతులు, మహిళలు, పెద్దలు, పిల్లలు సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకొన్నారు. అదేవిధంగా పలు గ్రామాల్లో పతంగులు, ముగ్గులు, క్రికెట్ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. పలువురు తమ మిత్రులకు, కుటుంబసభ్యులకు సోషల్‌మీడియాలో పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ పోస్టు చేసుకున్నారు.

మరికల్‌లో..

మరికల్, జనవరి 16: క్రీడాలతో మానసికోల్లాసంతోపాటు స్నేహబంధం పెంపొందుతుందని జెడ్పీ వైస్‌చైర్‌పర్సన్ గౌని సురేఖారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో మరికల్ వికాస వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ట్రాక్టర్ రివర్స్ గేర్ పోటీలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మట్లాడుతూ యువత గ్రామాభివృద్ధికి చేయూతనివ్వాలని సూచించారు. కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు సూర్యమోహన్, గొల్ల కృష్ణయ్య, రాజేశ్, ఎంపీటీసీ గోపాల్, హెచ్ శ్రీనివాసులు, మతీన్, కృష్ణయ్య, మరికల్ వికాస వేదిక అధ్యక్షుడు ఆంజనేయులు, కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, యువకులు శివకుమార్, మహిందర్, అనర్వర్ పాల్గొన్నారు.

మిడ్జిల్‌లో..

మిడ్జిల్, జనవరి 16 : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మిడ్జిల్ మండల కేంద్రంలో సీతారామాంజనేయస్వామి ఆలయంలో ఆలయ కమిటీ తరపున ముగ్గుల పోటీలు నిర్వహించారు. మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో ముగ్గుల పోటీల్లో మహిళలు, క్రికెట్ పోటీల్లో యువత, యువతీలు పాల్గొన్నారు. మండలంలోని కొత్తూర్, బోయిన్‌పల్లి, మల్లాపూర్, కొత్తపల్లి, వాడ్యాల్, రాణిపేట, చిల్వేర్ తదితర గ్రామాల్లో ఘనంగా సంక్రాంతి వేడుకలు నిర్వహించారు.

రాజాపూర్‌లో..

రాజాపూర్, జనవరి 16 : మండలకేంద్రంతోపాటు మండలంలోని పలు గ్రామాల ప్రజలు సోమవారం, మంగళవారం సంక్రాంతి, కనుమ వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. మహిళలు ఇండ్ల ముంగిళ్లలో రంగురంగుల ముగ్గులు వేసి అలంకరించారు. ఉదయం నుంచే అలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి కుటుంబ సభ్యులతో కలిసి పండుగను అనందంగా జరుపుకొన్నారు. మండల కేంద్రంతోపాటు మండలంలోని తిర్మలాపూర్, కుచ్చర్‌కల్, ముదిరెడ్డిపల్లి, తదితర గ్రామాల్లో సంక్రాంతి పండుగా సందర్భంగా క్రికెట్, వాలీబాల్ క్రీడా పోటీలు నిర్వహించారు.

చొక్కంపేటలో..

రాజాపూర్ మండలం చొక్కంపేటలో సంక్రాంతి పర్వాదినం పురస్కరించుకోని గ్రామంలో తిరుమలనాథ స్వామి ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. స్వామివారికి ఎంపీటీసీ అభిమన్యురెడ్డి, సర్పంచ్ కృష్ణయ్య పట్టువస్త్రాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో సర్పంచులు సేవ్యానాయక్, లక్ష్మి, రంజిత్, శ్రీనివాస్, హన్యానాయక్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

నారాయణపేటలో..

నారాయణపేట టౌన్, జనవరి 16: పట్టణ ప్రజలు మకర సంక్రాంతి, కనుమ పండుగలను ఘనంగా జరుపుకొన్నారు. మహిళలు వేకువజామునే ఇంటి ముందు కల్లాపి చల్లి రంగులతో ముగ్గులను వేసి గొబ్బెమ్మలు పెట్టి పూజలు చేశారు. ప్రత్యేక వంటకాలు వండి ఆరగించారు. చిన్నారులు గాలి పటాలు ఎగురవేస్తూ ఉల్లాసంగా గడిపారు.

మక్తల్‌లో..

మక్తల్ టౌన్, జనవరి 16 : మండల వ్యాప్తంగా ప్రజలు సంక్రాంతి సంబురాలు ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని కృష్ణ గ్రామం, మక్తల్ మండలం పసుపుల, పంచదేవపాడు, పారేవుల వద్ద కృష్ణా నదిలో ప్రజలు పుణ్యస్నానాలు ఆచరించి తమ ఇష్టదైవాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నవాబ్‌పేటలో..

నవాబ్‌పేట, జనవరి 16 : మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో సంక్రాంతి పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. సోమవారం మకర సంక్రాంతి ఉత్సవాల్లో భాగంగా ఆడపడుచులు ఇంటి వాకిళ్లలో రంగురంగుల రంగవల్లులు తీర్చిదిద్దారు. నవాబ్‌పేట మండల కేంద్రంలో హనుమాన్ ఆలయం చుట్టూ తేరుతోపాటు ఎద్దుల బండ్లను, వాహనాలను ఊరేగించారు.

ఊట్కూర్‌లో..

ఊట్కూర్, జనవరి 16 : సంక్రాంతి పర్వదిన వేడుకలను అన్ని గ్రామాల్లో ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. పలు గ్రామాల్లో వాలీబాల్, క్రికెట్, ముగ్గులు, పతంగుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మి, జెడ్పీటీసీ అశోక్‌కుమార్‌గౌడ్, పీఏసీసీఎస్ చైర్మన్ బాలరెడ్డి, సర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, మాజీ విండో అధ్యక్షుడు నారాయణరెడ్డి, గాంధీ యూత్ సభ్యులు నరేశ్, తరుణ్, మనోహర్, నవీన్‌గౌడ్ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

ఎదిరలో వాలీబాల్ పోటీలు

మహబూబ్‌నగర్‌టౌన్, జనవరి 16 : సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ఎదిర 4వ వార్డులో కేవైఎస్ యూత్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు నిర్వహించారు. సోమవారం ముగింపు సందర్భంగా విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడలతో స్నేహ భావం పెంపొందుతుందని, క్రీడల్లో యువత రాణించాలన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమాని, క్రీడస్ఫూర్తిని చాటాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ యాదమ్మ, గ్రామపెద్దలు సూద నర్సింహులు, వెంకటయ్యగౌడ్, ఎల్లయ్య, రాములు, అబ్దుల్, హకీం, అల్లీశేఖర్, శ్రీనివాసులు, ఆంజనేయులు, గోపాల్, తిరుపతయ్య, నరేశ్, శ్రీశైలం, వీరస్వామి, కృష్ణ, యువకులు పాల్గొన్నారు.

సామాజిక సేవలో భాగస్వాములు కావాలి

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

ఎమ్మెల్యేకు బెడ్‌షిట్లను అందజేస్తున్న సభ్యులు

మహబూబ్‌నగర్‌టౌన్, జనవరి 16 : సామాజిక సేవలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సీనియర్ సిటిజన్స్ ఫోరం ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వంద బెడ్‌షిట్లను ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఫోరం ప్రతినిధులు జగపతి రావు, చంద్రమౌళి, బాలకృష్ణ పాల్గొన్నారు.

బండ్ల ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే

మూసాపేట : జానంపేటలో బండ్ల ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్

మూసాపేట, జనవరి 16 : మండలంలోని జానంపేటలో నిర్వహించిన బండ్ల ఊరేగింపులో దేవరకద్ర ఎమ్మెల్యే జీ మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు. గ్రామంలో సోమవారం సంక్రాంతి పండుగ సందర్భంగా ఆంజనేయ స్వామి ఆలయం వరకు ఎద్దుల బండ్లు, కార్లు, ఆటోలు, ట్రాక్టర్లు, మోటర్ సైకిల్స్‌ను అలంకరించుకోని ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపులో ఎమ్మెల్యే జీఎంఆర్ ఎద్దుల బండిపై గ్రామస్తులతోపాటు కలిసి పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

దమగ్నాపూర్‌లో..

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), జనవరి 16 : ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి స్వగ్రామం చిన్న చింతకుంట మండలం దమగ్నాపూర్‌లో సోమవారం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని వీరశైవ అర్చక పురోహితులు మఠం సురేశ్, కన్మనూరు సురేశ్, పరమేశ్, శ్రావణ్ ఎమ్మెల్యే జీఎంఆర్ దంపతులను శాలువాతో సన్మానించి వేద మంత్రాలతో ఆశీర్వాదించారు. అనంతరం వారు నూతన పంచాంగ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు వారిని సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

ఆకట్టుకున్న వీరాభిమన్యు నాటక ప్రదర్శన

ఊట్కూర్, జనవరి 16: సంక్రాంతిని పురస్కరించుకొని మండలంలోని మల్లెపల్లిలో సోమవారం రాత్రి నిర్వహించిన వీరాభిమన్యు నాటక ప్రదర్శన ఆకట్టుకుంది. సర్పంచ్ మాణిక్యమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన నాటక ప్రదర్శనను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నానాటికి అంతరించి పోతున్న కళలను కాపాడేందుకు సొంత ఖర్చులతో నాటక ప్రదర్శన ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం కళాకారులను సన్మానించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాలస్వామి, నాయకులు కతలప్ప, భీమప్ప పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై విజయగాథలు రూపొందించాలి

నారాయణపేట టౌన్, జనవరి 16 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసిన సంక్షేమ పథకాలపై విజయగాథలు రూపొందించాలని కలెక్టర్ శ్రీహర్ష తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నీతి అయోగ్ కార్యక్రమంపై నర్వ మండల అధికారులతో నిర్వహించిన సమా వేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోప్రతి శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న పథకాల విజయాలపై డాక్యుమెంటేషన్ రూపొందించాలన్నారు. ఆయా ప్రభుత్వ శాఖలు నర్వ మండలంలో సక్సెస్ స్టోరీస్ ఇవ్వాలన్నారు.

ప్రభుత్వ దవాఖానలో కాన్పులు, పామాయిల్ తోటలు, వెటర్నరీ వ్యాక్సినేషన్, హార్టికల్చర్, అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ, న్యూట్రిషన్ పంపిణీ, ఆదర్శ అంగన్‌వాడీ కేంద్రాలపై విజయ గాథలు రూపొందించి పంపాలని సూచించారు. సమావేశంలో డీఆర్డీవో గోపాల్‌నాయక్, డీఏవో జాన్‌సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

యువత రాజకీయాల్లోకి రావాలి

మక్తల్ టౌన్, జనవరి 16: యువత రాజకీయాల్లోకి వచ్చినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందనే సంకల్పంతోనే సుధాన్స్ సైకిల్ యాత్ర చేపట్టినట్లు తెలంగాణ ఉద్యమకారుడు రామలింగం అన్నారు. జైపూర్ నుంచి చేపట్టిన సైకిల్ యాత్ర కర్ణాటక నుంచి కృష్ణ బ్రిడ్జి వద్ద మంగళవారం తెలంగాణకు చేరుకుంది. ఈ సందర్భంగా రామలింగం ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశంలో యువకులు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకొని అభివృద్ధికి దోహదపడే నాయకులను ఎన్నుకోవాలని లక్ష్యంతో సుధాన్స్ జైపూర్ నుంచి సైకిల్ యాత్ర చేపట్టారన్నారు. ఇప్పటి వరకు 2వేల కిలోమీటర్ల సైకిల్ యాత్రను పూర్తి చేసుకున్న సుధాన్స్‌ను అభినందించారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

మక్తల్ టౌన్, జనవరి 16 : పట్టణంలోని ఐదో వార్డుకు చెందిన రామలింగం ఇటీవల గుండె సంబంధవ్యాధితో మృతి చెందాడు. కౌన్సిలర్ మొగులప్ప ద్వారా సమాచారం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేల నగదు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాధిత కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటామన్నారు. ఆయన వెంట కౌన్సిలర్లు మొగలప్ప, రాములు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Chinna Chinthakunta Village కి చెందిన Sangamoni Naganna S/o S. Savaranna, aged 51 years, Occ: Mason, R/o H.No.7-16/1, Chinna Chinthakunta Village & Mandal, Mahabubnagar Dist. **Applicant / Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ గారికి ఇల్లీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇల్లీ ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (7) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇల్లీ ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY : Residential house plot (H.No.7-16/1), extent 342.22 Sq.yards block No.1 situated within the limits of Chinna Chinthakunta Village & Mandal, Mahabubnagar Dist., **Bounded by: East:**9.6 ft wide road, **West:** 3 ft. common sheri, House of Venkatanna, Naganna No.7-16/1, **North:** CC Road, **South:** 3ft. common sheri and house of Kammari Venkataiah.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Mahabubnagar కి చెందిన Mohammed Abdul Saleem S/o Mohammed Abdul Raheem, aged 67 years, Occ: Business, R/o H.No.1-6-83/B, Subhashnagar, Mahabubnagar Dist. **Applicant / Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ గారికి ఇల్లీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇల్లీ ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (7) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇల్లీ ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY : Open land which was converted into non-agriculture extent Ac.0-20gts., in Sy.No.293/A, extent Ac.0-20 gts., in Sy.No.293/E, total extent Ac.1-00 gts., situated within the limits of Yenugonda, Mahabubnagar Municipality **Bounded by: East:** Way, **West:** Land of Immadi Narayana, **North:** Railway line, **South:** Chervu katta.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★శ్రీరామ కాలనీ, క్రిష్టియన్‌పల్లిలో 244 గజాల E/P, 33 ఫీట్ల రోడ్డు ఉన్న 1 ప్లాటు మరియు ఆదర్శనగర్ కాలనీ, క్రిష్టియన్‌పల్లిలో 200 గజాల W/P, 2 ప్లాట్లు 30 ఫీట్ల రోడ్డుకు కలవు సంప్ర॥
9010200425, 9490054541
NT- MBNR

★మహబూబ్‌నగర్ to నాగర్‌కర్నూల్ హైవే ఫేసింగ్ 300 ఎకరాల డిటిసిపి అప్రూవల్ లేఔట్‌లో 99 నెలల EMI ఫెసిలిటీ కలదు. Marketing Executives కావలెను. Cont: 9133399095
NT- 320376

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపా